# ఘనంగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



2

హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, వెస్ట్ ఇన్చార్జి అంగ ప్రశాంతి

బైక్ ర్యాలీ, గజమాలతో ఘన స్వాగతం పలికిన జనసేన పార్టీ శ్రేణులు


# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

సోమవారం | 4 | నవంబర్ | 2024 పేజీలు: 6


# తల్లికి వందనం లేదు నాన్నకు ఫుల్లుగా ఇందనం ఇచ్చారు

**స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై చంద్రబాబు ప్రకటన చేస్తారని ఉత్తరాంధ్ర ప్రజలు ఆశించారు**

**మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**



విశాఖపట్నం, నవంబర్ 3 మనం న్యూస్: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై చంద్రబాబు ప్రకటన చేస్తారని ఉత్తరాంధ్ర ప్రజలు ఆశించారని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారు అని విమర్శించారు. ప్రభుత్వ అసమర్థతను పక్కదారి పట్టించే ప్రయత్నం సీఎం బాబు చేస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో ఋషికొండ టూరిజం ప్రాజెక్టు లాంటి నిర్మాణాలు ఎక్కడా లేవన్నారు. నిన్న చంద్రబాబు షెడ్యూల్ లో కూడా ఏపీ టూరిజం బిల్డింగ్ అని షెడ్యూల్ విడుదల చేశారు అని గుర్తు చేశారు. చంద్రబాబు జీవితంలో ఎప్పుడైనా ఋషికొండ టూరిజం భవనాలు లాంటివి నిర్మించారా అంటూ ప్రశ్నించారు. రూ. 15 వందల కోట్లు పెట్టి చంద్రబాబు తాత్కాలిక సచివాలయం కట్టారని ఎద్దేవా చేశారు. వర్షం వస్తే మంత్రుల పేషిల్లోకి వరద నీరు వస్తుంది, తాత్కాలిక సచివాలయం పేరుతో పెద్ద ఎత్తున దోచేశారని ఆరోపించారు. ఋషికొండ నిర్మాణాలు అద్భుతంగా ఉన్నాయని సీఎం చంద్రబాబు ..మిగతా 2లో



# పచ్చదనంగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దుతాం

**నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**

విశాఖపట్నం నవంబర్ 3: మనం న్యూస్: విశాఖ నగరాన్ని పచ్చదనంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపు నిచ్చారు. ఆదివారం ఆమె ఐదువజోన్ 52వ వార్డు మద్రిపాలెం వద్ద నేచర్ గార్డెన్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ..మిగతా 2లో

# జగన్ దుర్మార్గపు చర్యలే ఓడించాయి

2

కంటికి కనిపించిన స్థలాలు కబ్జా

క్రీడాకారుల స్థలాన్ని సైతం వదలని వైనం

హెలిప్యాడ్ కోసం శాప్ భూమి ఆక్రమణ

శాప్ ఛైర్మన్ శ్రీ అనిమిని రవినాయుడు



# మురుగునీటితో ఇబ్బందులు!

శానిటేషన్ పర్యవేక్షణ గాలికి వదిలేసిన

6వ వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్

ఆఫీస్ కదలకుండానే విధులు.. వార్డు సెక్రటరీలకు బాధ్యతలు

జోన్ -2 అధికారులు నిర్లక్ష్యం..

విసుగు చెందుతున్న స్థానిక ప్రజలు





మధురవాడ నవంబర్ 3 మనం న్యూస్: అసలే శీతాకాలం.. వ్యాధులు ప్రబలేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా మురుగునీరు పారుదల లేకపోతే దోమలు వృద్ధి చెంది.. విషజ్వరాలు వ్యాపించే ప్రమాదముంది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు పారుదలకు పారిశుధ్య సిబ్బంది ముందుకు రాకపోవడం, అధికారులు కూడా పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

జివిఎంసి ఆరో వార్డు పరిధి పి ఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో ఉన్న సాంకేతిక కళాశాల యాజమాన్యం తమకేమి పట్టనట్లు నిలిచిపోయిన వర్షపు నీరు పోయేందుకు వీలు లేకపోవడంతో గత కొంత కాలంగా వర్షపు నీటిని స్టేడియం వైపు రోడ్లుపై వొదులుతున్నారు. దీనితో రోడ్లన్నీ ..మిగతా 2లో

# ఘనంగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

**హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, వెస్ట్ ఇన్చార్జి అంగ ప్రశాంతి**

**బైక్ ర్యాలీ, గజమాల తో ఘన స్వాగతం పలికిన జనసేన పార్టీ శ్రేణులు**



విశాఖపట్నం నవంబర్3 మనం న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు, యువ నాయకుడు ముప్పిన ధర్మేంద్ర ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యుడు వంశీ కృష్ణ శ్రీనివాస్, ఏపీ యు ఎఫ్ ఐ డి సి డైరెక్టర్ ఏ ప్రశాంతి చేతుల మీదుగా 58 వార్డ్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. సింధియా జంక్షన్ నుంచి భారీ బైక్ ర్యాలీతో పారిశ్రామిక ప్రాంతం జనసైనికులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. భారీ గజమాలతో ఎమ్మెల్యే వంశీకృష్ణ కి, ప్రశాంతి కి వార్డు జనసేన పార్టీ శ్రేణులు ఆహ్వానించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ పార్టీ లో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం వుంటుందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులు సాధన కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సౌత్ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి గారు, 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె సురేష్, 61 వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు, జనసేన యువ నాయకులు సునీల్, వీర మహిళలు, జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మురుగునీటితో ఇబ్బందులు!

మొదటి పేజీ తరువాయి...

చెరువులను తలపిస్తూ రోడ్లను నాశనం చేస్తున్నారు. స్థానిక సమీపంలో ఉన్న ఇళ్ళ ముందుమురుగునీరు నిలిచిపోయి కాలవల్ల రోడ్లమీద ప్రవహిస్తుంది. ఒక్కొక్క చోటు అయితే చెరువులను సైతం తలపిస్తున్న స్థానిక జీవీఎంసీ అధికారులు కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా అటుగా వెళుతున్న ప్రజలు వాహనదారుల



ఇబ్బందులను పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు. కొంతకాలంగా మురుగునీరు ఒకే దగ్గర ఉండిపోవటంతో నిల్వ ఉన్న మురుగునీరు దుర్వాసనతో అవస్థలు పడుతున్నామని అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం శీతకాలం కావడంతో మరింత నీరు చేరి మురుగు నీరు మూలంగా తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు వెళ్లకుండా ఒకే దగ్గర నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెంది రోగాలకు గురవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశాన్ని మురుగునీరు పోయే విధంగా చేయాలని కాలనీవాసులు కోరుతున్నరు.అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో దుర్వాసన వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా జీవిఎంస్ అధికారులు చొరవ చూపి పరిష్కారం చూపాలని కోరుతున్నారు



# తల్లికి వందనం లేదు నాన్నకు ఫుల్లుగా ఇందనం ఇచ్చారు

మొదటి పేజీ తరువాయి...

తన మాటల్లోనే చెప్పడం విశేషం అన్నారు. ఋషికొండ టూరిజం భవనాలను మేమే ప్రారంభించాం.. ప్రజలకు ఋషికొండ భవనాలు చూపిస్తామని చంద్రబాబు అంటున్నారు. అమరావతి తాత్కాలిక సచివాలయం కూడా చూపిస్తే ఎవరి నిర్మాణాలు గొప్పవో ప్రజలే నిర్ణయిస్తారు అని సవాల్ విసిరారు. ప్రభుత్వానికి అమరావతి తప్పితే వేరే ప్రాంతం అవసరం లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత విశాఖే పెద్ద నగరం అన్నారు. అందుకే విశాఖను రాజధాని చెయ్యాలని అనుకున్నాం అన్నారు. విశాఖ గ్రోత్ ఇంజెన్ గా ఉపయోగపడుతుంది.. రాష్ట్రపతి, ప్రధాని వంటి పెద్దలు వచ్చినప్పుడు ఈ భవనాలు ఉపయోగపడతాయి అన్నారు. స్టేట్ గెస్ట్ హౌస్ కట్టాలని మా ప్రభుత్వం భావిస్తే కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చారు అని పేర్కొన్నారు. ఋషికొండ భవనాలు దేనికి వాడుతారో చెప్పాలని, కేవలం ఋషికొండ భవనాలు మాత్రమే కాదు. ఉద్దానం రీసెర్చ్ సెంటర, మెడికల్ కాలేజీలు, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్ వంటివి కూడా ప్రజలకు చూపించాలి అని పేర్కొన్నారు. పోలవరం నిర్మాణం ఎలా జరుగుతుందో చూపించడానికి రూ. 150 కోట్లు వృధా చేశారు అని విమర్శించారు. హైదరాబాద్ లో చంద్రబాబు ఇళ్ళు, ఫార్మ్ హౌస్ రెన్నోవేషన్ కోసం కోట్లు ఖర్చు చేశారు. సూపర్ సిక్స్ అన్నారు ఒక రన్ కూడా తియ్య లేదని ఎద్దేవా చేశారు. ఇంకెప్పుడు సిక్స్ కొడతారు. గ్యాస్ ఇచ్చాం అంటున్నారు. ముందు ప్రజలు డబ్బులు కడితే ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదన్నారు. మద్యం ధరలు తగ్గింపు అని బోర్డులు పెట్టారు. నిత్యావసర ధరలు తగ్గించకుండా మద్యం ధరలు తగ్గించారు. తల్లికి వందనం లేదు. నాన్నకు ఫుల్లుగా ఇందనం ఇచ్చారు.. అంటూ విమర్శించారు. స్టీల్ ప్లాంట్ ను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

గుర్ల డయేరియా బాధితులను చంద్రబాబు ఎందుకు పరామర్శించలేదు.. అని ప్రశ్నించారు. ఆ కుటుంబాలను ఎందుకు పిలిచి మాట్లాడలేదు.. అని అన్నారు. గుంతలు సృష్టించి గుంతలు కప్పుతున్నారు. ఉన్న గుంతలను కప్పాలి.. బాగున్న రోడ్లు తవ్వేసి కప్పేస్తున్నారు.. అని పేర్కొన్నారు. లేని గోతులను సృష్టిస్తున్నారు అన్నారు. గుంతలు పూడ్చడానికి ఇంత ప్రచారం దేనికి.. అన్నారు.

చంద్రబాబు విజనరీ కాబట్టీ..

ఋషికొండ భవనాలు ఎలా వాడాలో ఆయనే ఆలోచించాలి అన్నారు. ఆర్సెలా మిట్టల్ పెట్టుబడులు పెట్టాలని మా ప్రభుత్వంలోనే నిర్ణయం జరిగింది. 2 నుంచి 3 వేల ఎకరాలు సముద్ర తీరంలో ఇస్తే పెట్టుబడులు పెడతామని మిట్టల్ చెప్పారు.. జగన్ కూడా ల్యాండ్ పూలింగ్ కోసం ఆలోచించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. ఉన్న స్టీల్ ప్లాంట్ ను కాపాడాలి.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ ఆపకపోతే మద్దతు ఉపశమహరించుకుంటాం అని కేంద్రాన్ని హెచ్చరించాలి.

మన ఎంపీల మద్దతుపైనే కేంద్రం ఆధారపడి ఉందన్నారు. చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదు.. పోలవరం ఎత్తు తగ్గించినా చంద్రబాబు మాట్లాడటం లేదన్నారు. రాష్ట్రంలో మరి పార్టీ ప్రతిపక్షంలో లేదు.. అన్ని పార్టీలు ఆయనతో ఉన్నాయి. విశాఖ రైల్వే జోన్ కోసం భూములు మేమే కేటాయించాం.. జనవరిలోనే భూమిని అప్పగించాం కొట్టం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజా పక్షాన పాలన చేయాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కోరారు.

# పచ్చదనంగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి...

జియ్యాని శ్రీధర్తో కలిసి ముఖ్య అత్యధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందుతున్న నగరమని పర్యాటకులు సందర్శులు ఎంతోమంది వస్తారని వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు విశాఖ నగరాన్ని గ్రీన్ సిటీగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేయడం జరుగుతుందని అందుకు నగర ప్రజలు ఎన్జీవోస్ వాకర్ అసోసియేషన్స్ నివాస సంక్షేమ సంఘం సభ్యులు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు విద్యాసంస్థలు కృషిచేసి విశాఖని హరిత విశాఖగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం కొరకు మిద్ధితోటలు గార్డెన్స్ పెంచుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అలాగే నేచర్ గార్డెన్స్ అసోసియేషన్ సభ్యులు విశాఖ నగరాన్ని మరింత పచ్చదనంగా పంపించేందుకు మొక్కలను పెంచే కార్యక్రమం శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నేచర్ గార్డెన్స్ అసోసియేషన్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ దుర్మార్గపు చర్యలే ఓడించాయి

**కంటికి కనిపించిన స్థలాలు కబ్జా**

**క్రీడాకారుల స్థలాన్ని సైతం వదలని వైనం**

**హెలిప్యాడ్ కోసం శాప్ భూమి ఆక్రమణ**

**శాప్ చైర్మన్ శ్రీ అనిమిని రవినాయుడు**



విశాఖపట్నం నవంబర్ 3 మనం న్యూస్: జగన్ దుర్మార్గపు చర్యల వల్లే ఓడిపోయాడని, ఆ విషయం అతనికి తెలిసినప్పటికీ ఎందుకు ఓడిపోయానో తెలియడం లేదంటూ నంగనాచి కబుర్లు చెబుతున్నాడని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజమెత్తారు. క్రీడాకారుల ఆటస్థలాలను సైతం ఆక్రమించుకున్న దౌర్భాగ్యుడు అంటూ దుయ్యబట్టారు. విశాఖపట్నం రుషికొండ బీచ్ను ఆనుకుని ఉన్న శాప్ భూమిని ఆదివారం ఆయన పరిశీలించారు. శాప్ పరిధిలో నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్కు సంబంధించిన భూమి ఆక్రమణకు సంబంధించి స్థానిక మీడియాతో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ఆఖరికి క్రీడాకారుల భూమిని కూడా విడిచిపెట్టలేదన్నారు. 2002లో అప్పటి ముఖ్యమంత్రి సీఎం నారా చంద్రబాబునాయుడు వాటర్ స్పోర్ట్స్ నిర్వహణకు ఎకరం భూమిని కేటాయించారన్నారు. అప్పటినుంచి ఈ ప్రాంతంలో శాప్తోపాటు వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్, ఫెడరేషన్లు సంయుక్తంగా అనేక పోటీలను నిర్వహించేవారన్నారు. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం క్రీడారంగాన్ని అణగదొక్కిందని, క్రీడాకారులను సైతం నాశనం చేసిందని మండిపడ్డారు. జగన్ తన హెలిప్యాడ్ కోసం శాప్ ఆధీనంలో ఉన్న వాటర్ స్పోర్ట్స్ స్థలాన్ని ఆక్రమించారన్నారు. రాత్రికి రాత్రే డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారులను, క్రీడాకారులను బెదిరించి స్థలాన్ని కబ్జా చేశారన్నారు. ఫలితంగా నాటి నుంచీ వాటర్ స్పోర్ట్స్ నిర్వహించలేదని, క్రీడాకారులు సైతం నష్టపోయారన్నారు. జీవితాంతం ఆయనే సీఎంగా భావించుకునే ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డాడని, అందుకే ప్రజలే జగన్కు తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. ఆక్రమించుకున్న భూమిని తిరిగి శాప్ వెనక్కి తీసుకుంటుందని, ఈ సమస్యను సీఎం చంద్రబాబునాయుడు దృష్టిలో పెట్టి స్థలాన్ని వెనక్కి తీసుకుంటామన్నారు. అలాగే వాటర్ స్పోర్ట్స్కు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామని, త్వరలోనే క్రీడాకారులు యథావిధిగా వాటర్ స్పోర్ట్స్ ఆడుకునేలా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అలాగే ఆడుదాం ఆంధ్రా పేరుతో పేద క్రీడాకారుల సొమ్మును కాజేసిన ఏ ఒక్కరినీ విడిచిపెట్టేది లేదని, త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలను వెల్లడిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ జూన్ గాలియట్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కోలా రంజిత్, తెలుగు యువత నాయకులు సురేంద్రచౌదరి పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కావొద్దు

**ఉపకార్ కప్ విజేత వాల్తేరు లెవెన్‌లి**

**బహుమతుల ప్రదానోత్సవంలో**

**డా. సీపీ శంఖ బ్రత భాగ్చి**

**క్రీడలతోనే మానసిక ఆరోగ్యం**

**నిర్మాత కంచర్ల అచ్యుత రావు**



విశాఖపట్నం, నవంబర్ 3 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు పెద్ద కుమారుడు యశ్వంత్ బాబు 27 వ జయంతి కార్యక్రమం ఆది వారం ఉదయం ఆరిలోవ పినాకిల్ గ్రౌండ్స్ లో నిర్వహించారు. ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావు, హీరో ఉపేంద్ర బాబు, కుటుంబ సభ్యులు సుబ్బ లక్ష్మి, సునీత, కిరీటి, పార్ధు యశ్వంత్ బాబు చిత్ర పటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉపకార్ కప్ సీజన్ 2 క్రికెట్ మ్యాచ్ ఫైనల్ మ్యాచ్ క్రాంతి లెవెన్, వాల్తేరు లెవన్ జట్ల మధ్య నిర్వహించారు. క్రీకాకారులకు బహుమతి ప్రదానోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత భాగ్చి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కంచర్ల అచ్యుత రావు సేవలు గురించి విన్నాను అని గుర్తు చేశారు. ఒక పోలీసు కుటుంబానికి కూడా ఆయన అండగా నిలిచారు. కొవిడ్ సమయంలో కూడా ఆయన ఎన్నో సేవలు చేశారు అని కొనియాడారు. యువతే మన భవిత అన్నారు. క్రీడాకారులు దేశానికి మంచి పేరు తేవాలి అని కోరారు. నేటి యువత గంజాయి, మద్య పానం కి బానిసలు అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఏ సమస్యా వున్న తనకు 7995095799 నంబర్ కి సంప్రదించాలి అని కోరారు. మార్పు కార్యక్రమం కింద డి ఎడిక్షన్ ద్వారా మత్తు నుంచి విముక్తి కల్పిస్తున్నాం అన్నారు. యువకులు గంజాయి సేవనం ద్వారా మెదడు దెబ్బ తిని విచక్షణ కోల్పోతారు అన్నారు. ఇంకా మానసిక రోగులుగా తయారు అవుతారు అన్నారు. తల్లి దండ్రులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అని విచారం వ్యక్తం చేశారు. యువతలో ప్రేమ సహజమే కానీ, ప్రేమ విఫలమయ్యి ఆత్మహత్యే శరణ్యం అనుకోవడం సరికాదు అన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్టు ఆత్మ విశ్వాసం పెంచుకోవాలి అని కోరారు. సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలి అన్నారు. తనకు కూడా అడ్వెంచర్ స్పోర్ట్స్ అంటే ఎంతో ఇష్టం అన్నారు. అలాగే, పర్వతారోహణ హాబి అని గుర్తు చేశారు. క్రీడలతో ఆరోగ్యం పెరుగుతుంది అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన కంచర్ల అచ్యుత రావు ను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి కార్యక్రమాలకు పోలీసు శాఖ సహకారం అందిస్తాం అన్నారు. జాతీయ క్రికెట్ జట్టుకు విశాఖ నుంచి, ఆరి లోవ నుంచి క్రీడాకారులు ఎంపిక అవుతారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాత కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి వచ్చిన తర్వాత నగరంలో శాంతి భద్రతలు మెరుగుపడ్డాయి అని కొనియాడారు.



యువత అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ విధానం నమ్మిన వ్యక్తి సీపీ అని తెలిపారు. ఐ పి ఎల్ తరహాలో ఫ్రాంచైజీ ద్వారా క్రికెట్ జట్లను కొనుగోలు చేసి క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించాం అన్నారు. గత ఏడాది 12, ఈ ఏడాది 24 జట్లు పాల్గొన్నాయి అని అన్నారు. ఈ టోర్నమెంట్ ప్రత్యక్ష ప్రసారం చేశాం అన్నారు. దీంతో ఇతర క్రీడాకారులకు ప్రోత్సాహం పెరుగుతుంది అన్నారు. మానసిక ఆరోగ్యం పెరుగుతుంది అన్నారు. ఇంకా బాక్సింగ్, వాలీబాల్, ఫుట్ బాల్ టోర్నమెంట్లు, త్వరలో రెండో సారి టార్గెట్ బాల్ టోర్నమెంట్ కూడా జరుగుతుంది అన్నారు. ఈ టోర్నమెంట్ విజయ వంతంగా నిర్వహించాం అన్నారు. యశ్వంత్ బాబు 27 వ జయంతి వేడుకలలో భాగంగా బహుమతి ప్రదానోత్సవం నిర్వహించాం అన్నారు.

ప్రముఖ సినీ హీరో కంచర్ల ఉపేంద్ర బాబు మాట్లాడుతూ, క్రికెట్ టోర్నమెంట్ దిగ్విజయంగా జరగడం అన్నయ్య కూడా శంతోషపడతారు అన్నారు. తన తండ్రి, సీపీ భావాలు కలవడం వల్లనే ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానించాము అన్నారు. క్రీడాకారులు కి ఇటువంటి టోర్నమెంట్లు ప్రోత్సాహం ఇస్తాయి అన్నారు. ఇరు జట్ల క్రీడాకారులను ఈస్ట్ ఏ సి పి లక్ష్మణ మూర్తి పరిచయం చేసు కున్నారు. క్రాంతి లెవెన్ జట్టు మొదట్ బ్యాటింగ్ చేసి 62 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన వాల్తేరు లెవెన్ జట్టు వికెట్లు ఏమి నష్టపోకుండా 63 పరుగులు చేసి విజేతగా నిలిచింది. విజేతలకు నగదు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంతో పాటు కిరణ్మయి నృత్య అకాడమీ విద్యార్థులచే వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంచర్ల అచ్యుతరావు సమక్షంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీ చేతుల మీదుగా విజేతలకు, టీం సభ్యులకు బహుమతులు అందజేశారు. అక్టోబర్ 20 వ తేదీన టోర్నమెంట్ మొదలవ్వడం తెలిసిందే. మొత్తం 24 జట్లు కింద 450 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేత జట్టు వాల్తేరు జట్టుకు రూ. 1.20 లక్షలు ప్రైజ్ మనీ, ట్రోఫీ అందజేశారు. రన్నర్ జట్టు క్రాంతి లెవెన్ జట్టుకు రు. 60 వేలు, తృతీయ బహుమతి గెలుచుకున్న కాశిం లెవెన్ జట్టుకు రూ. 30 వేలు అందజేశారు. డ్రీమ్ జట్టు ఆటగాడు నాగ రాజు, పవన్ బెస్ట్ బ్యాట్స్మన్, బెస్ట్ బౌలర్ రమేష్, బెస్ట్ ఫీల్డర్ గోపి , ఇంకా సాయి అవార్డులు అందుకున్నారు. విశాఖ సౌండ్స్ అండ్ లైట్స్ టీమ్ కి ద్వితీయ బహుమతి కింద రూ. 10వేలు, డూ ఆర్ డై జట్టు కి ప్రథమ బహుమతి కింద రూ. 20 వేలు అందజేశారు. ఈ నెల 25 వ తేదీన జరిగే వైజాగ్ స్టేట్ ప్రీమియర్ లీగ్ లోగో ను సీపీ ఆవిష్కరించారు. ప్రైజ్ మనీ కింద రూ. 5లక్షలు వుంటుందని, పోటీలు అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం లో జరుగుతుంది అని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే, ఏపీ వాలి బాల్ టోర్నమెంట్ కూడా జరుగుతుంది అన్నారు. అతిథులు, టోర్నమెంట్ కి సహకరించిన వారిని శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్ కుమార్, సభ్యులు అరుణ, అనిత, పద్మ, ఎస్ ఎస్ ఎల్ వి క్రియేషన్స్ మేనేజర్ నాగ, తదితరులు పాల్గొన్నారు






# ఘనంగా కోడి రామ్మూర్తి నాయుడు జన్మదిన వేడుకలు

మధురవాడ నవంబర్ 03 మనం న్యూస్ : ప్రముఖ మల్ల యుద్ధ వీరుడు , ఇండియన్ ఐకాన్ కోడి రామ్మూర్తి నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జాతరలో నిర్వహించారు. జాతర వాకర్ అసోసియేషన్ వారీ సౌజన్యంతో డ్రాగన్ ఫిట్నెస్ సెంటర్ హెడ్ ట్రైనర్, రెండు సార్లు ప్రపంచ రికార్డు హోల్డర్ పేదిరెడ్ల కనక రావు కలసి ప్రపంచ వీరుడు, కలియుగ భీముడు, ఇండియన్ హెర్క్యూల్స్ ప్రముఖ మల్ల యుద్ధ వీరుడు , ఇండియన్ ఐకాన్ కోడి రామ్మూర్తి నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జాతరలో నిర్వహించారు. జాతర మెంబర్ సత్యనారయణ, మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చి ప్రపంచ వీరుడుగా ఎదిగి ఉత్తరాంధ్రకే కాదు మన తెలుగు వారికి ఎంతో పేరు తెచ్చిన మహనీయుడు అని మాట్లడరు. సెక్రటరీ ముద్దాడ రామారావు మాట్లాడుతూ మన తెలుగు వారి సంస్కృతి తెలుగు వెలుగు ప్రపంచానికి చాటిన తెలుగు కిరణం రామ్మూర్తి నాయుడు అని కొనియాడారు. డ్రాగన్ ఫిట్నెస్ ట్రైనర్ పెదిరెడ్ల కనక రావు మాస్టర్ మాట్లాడుతూ ఏదో ఒక రంగంలో కఠోర శ్రమ, మొక్కవోని దీక్షతో కష్ట పడితే ప్రతి మనిషిలో ఒక శక్తి వుంటుంది. దానికి అందరూ అర్హులే అన్నారు. రైలు ఇంజన్లు ఒంటి చేత్తో ఆపి, ఇనుప గొలుసులు ఊపిరితో తెంపి , రెండు కార్లును రెండు చేతులతో గట్టిగా పట్టి, ఒక్క ఇంచ్ కూడా కదలకుండ కట్టిపడేసారు. ఇప్పటివరకు ఎవరు ఈ ఫీట్స్ చేయలేదన్నారు.

# ఆస్ట్రేలియా పర్యటనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ కు ప్రత్యేక ఆహ్వానం**

విశాఖపట్నం, నవంబర్ 3 మనం న్యూస్: స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలో నివసిస్తున్న తెలుగు ప్రజలు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్ ఆతిథ్యంగా ఏర్పాటు చేసిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ ఈనెల 3వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఐదు రోజులు పాటు జరగనున్నాయి. ఈ సమావేశంలో పాల్గొనడానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆస్ట్రేలియా వెళ్లారు.



# తెలుగు రాష్ట్రాల్లో మరింత పటిష్టంగా రైల్వే వ్యవస్థ

**రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ సీ.ఎం రమేష్**

విశాఖపట్నం, నవంబర్ 3 మనం న్యూస్: రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఎంపీ సీ.ఎం రమేష్ ఆధ్వర్యంలో స్టడీ విజిట్ లో భాగంగా బెంగళూరు నుండి తిరుపతికి కమిటీ సభ్యులు, రైల్వే అధికారులు ప్రయాణించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్లలో పరిస్థితులను కమిటీ పరిశీలించిన అనంతరం తెలుగు రాష్ట్రాల్లో రైల్వే వ్యవస్థను మరింత ఉన్నతంగా అభివృద్ధి చెందేలా కమిటీ కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. రైలు ప్రయాణంలో పలువురు ప్రయాణికులతో మాట్లాడి వారి సలహాలను సూచనలను తీసుకున్నారు. అదేవిధంగా అనేక పర్యాయల్లో జరుగు స్టాండింగ్ కంపెనీ సమావేశాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలియజేసారు. ఈ పర్యటనలో ఎంపీ వెంట బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణరావు ఉన్నారు.





## సీనియర్ జర్నలిస్ట్ హేమసుందర్ కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

### విజయవాడలో ప్రధానం చేసిన 'తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ'



విశాఖపట్నం/విజయవాడ, నవంబర్ 3 మనం న్యూస్: సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుందరరావుకు విజయవాడకు చెందిన తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ప్రధానం చేసింది. ఆదివారం సాయంత్రం విజయవాడ గాంధీనగర్ లోని హనుమంతరాయ గ్రంథాలయంలో ఆ సంస్థ నిర్వహించిన ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ హేమసుందర్ నుముఖ్య అతిథులచే జ్ఞాపిక ప్రశంసా పత్రం దుస్సాలువా గజమాలతో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఘనంగా సత్కరించారు. స%శీ%స్థ వ్యవస్థాపకులు డా.మాడుగుల రత్నకుమారి, ప్రధాన కార్యదర్శి డా. యూవీ రత్నంలతో పాటు ముఖ్య అతిధులు గౌరవ అతిథులు వివిధ రంగాలకు చెందిన అతిరథ మహారథులు అవార్డు గ్రహీతలను అభినందించారు. హేమసుందర్ జర్నలిస్ట్ గా గత మూడు దశాబ్దాల కాలం నుంచిసమాజాభివృద్ధికి అసాధారణమైన సహకారం అందించినందుకు గానూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు

# నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా స్టీల్ ప్లాంట్ ఎలా ఏర్పాటు చేస్తారు



నక్కపల్లి నవంబర్ 3 మనం న్యూస్: వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులు పోరాట కమిటీ సమావేశం ఈరోజు నక్కపల్లి మండలం చందనాడ తుఫాన్ భవనం లో జరిగింది,ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు పలు అంశాలపై చర్చించారు,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా, నక్కపల్లి లో ఏర్పాటు చేయబోతున్న వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ కొరకు సేకరించిన భూములలో ప్రభుత్వం ఆర్సెలాల్ మిట్టల్,విప్పన్ స్టీల్స్ సంయుక్తంగా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని నిన్న స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రే ప్రకటించారని నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకుండా స్టీల్ ప్లాంట్ ఎలా ఏర్పాటు చేస్తారని ముఖ్యమంత్రి ని ప్రశ్నిస్తున్నామని నాయకులు తెలిపారు, పరిశ్రమలు, అభివృద్ధి ఎంత ముఖ్యమో ఆ పరిశ్రమలు ఏర్పాటు కు భూములు, జీవితాలు త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఆదుకోవడం కూడా అంతే ముఖ్యమని ముఖ్యమంత్రి గారు కి తెలియదా అని ప్రశ్నించారు. ఇల్లులు కోల్పోతున్నటువంటి వారికి నేటికీ ఎక్కడ పునరావసం కల్పిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయలేదని ఏ సంవత్సరానికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తారు ఆ ప్యాకేజీ కూడా ఎంత ఇస్తారు నేటికీ తెలపలేదని, అంతేకాకుండా అనేకమంది పేద సాగుదారులు సాగు చేసుకుంటున్న భూములకి పరిహారం చెల్లించలేదని, చట్ట ప్రకారం చెట్లకు, నిర్మాణాలకు, బోరుబావులకు చెల్లించవలసిన పరిహారం పూర్తిస్థాయిలో చెల్లించలేదని ఇన్ని సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నప్పటికీ ఇవి పరిష్కారం చేయాల్సినటువంటి ప్రభుత్వం అవి పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు కోసం భూములు ఇచ్చినటువంటి రైతులను, ఉపాధి కోల్పోతున్నటువంటి కూలీలను, వృత్తుదారులను ఇక్కడ ఏర్పాటు చేసిన చేసిన పరిశ్రమలు వదిలే విష రసాయన జలాలు, వ్యర్థాలు సముద్రంలో కలిసి చేపలు చనిపోయి వృత్తి కోల్పోయే మత్స్యకారులను ఏ విధంగా ఆదుకుంటారో తెలియచేయకుండా నిర్వాసితులను మోసం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పరిశ్రమలు, అభివృద్ధి ఎంత ముఖ్యమో ఆ పరిశ్రమలు ఏర్పాటు కోసం త్యాగం చేస్తున్నటువంటి రైతులను , కూలీలను ఆదుకోవడం కూడా అంతే ముఖ్యం.నిర్వాసితుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయిన తర్వాత మాత్రమే ఇక్కడ ఏ విధమైన పరిశ్రమలైనా ఏర్పాటు చేయాలని అప్పటివరకూ ఎటువంటి పరిశ్రమలు ఏర్పాటు చేసిన ఊరుకునేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు ఎం.సత్యనారాయణ,టి.అప్పలస్వామి, గోవిందరావు, ఎస్.చిన్న,ఆర్.అప్పారావు,యూ.రమేష్,పి.చిన్నతాత,టి. నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు ప్రధాన రహదారి నిత్యం రద్దీ

### ప్రయాణికుల ఇబ్బందులు, అధికారుల వైఫల్యం

చింతూరు, మనం న్యూస్ నవంబర్ 3: చింతూరు గ్రామం ప్రస్తుతం నిత్య రద్దీతో వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ప్రధాన రహదారిపై వాహనదారులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అధిగమించరాని సమస్యలుగా మారాయి. ఒడిశా, చత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలకు ప్రధాన రహదారిగా ఉన్న ఈ మార్గం అంతర్ రాష్ట్ర రవాణాకు ముఖ్యపాత్ర పోషిస్తుండడంతో, చిన్న పెద్ద వాహనాలు, ట్రక్కులు నిరంతరం ప్రయాణిస్తూ నిత్యం రద్దీగా ఉంటుంది. చింతూరు, కూనవరం, విఆర్ పురం, ఎట్టపాక వంటి విలీన మండలాల ప్రజలు చింతూరులోని ప్రధాన కార్యాలయాలకు నిత్యం రావడం వల్ల వాహనాల రాకపోకలను మరింత పెరిగాయి. వీటికి తోడు చింతూరులోని వ్యాపార సముదాయాలు రహదారిని ఆక్రమించి, వ్యాపార ప్రదేశాల విస్తరణతో సమస్యను మరింత క్లిష్టతరం చేశాయి. దీనివల్ల పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారికి ఇరువైపులా వ్యాపారులు క్రమబద్ధీకరించకపోవడంతో, రోడ్డు మొత్తం రద్దీగా నిండిపోతోంది. రహదారిని పూర్తిగా ఆక్రమించినందువల్ల వాహనదారులకు సరైన మార్గాలు లేకుండా, ఇక్కడ ప్రయాణం తీవ్ర ఇబ్బందిగా మారిందని చింతూరు బీజేపీ మండల అధ్యక్షుడు డి.వి.ఎస్. రమణారెడ్డి ఈ సమస్యపై స్పందిస్తూ, "చింతూరును సబ్ డివిజన్‌గా గుర్తించి, ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలు, పోలీసు, ట్రెజరీ, ఫారెస్ట్, ఐటిడిఏ, ఎంపీడీవో కార్యాలయాలు ఇక్కడే ఉండగా కూడా, అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం



ఆశ్చర్యం కలుగుతుంది అని ఒకంత బాధను వ్యక్తం చేశారు. ఈ గ్రామానికి నిత్యం ప్రజా రవాణా రద్దీ సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి, కానీ అధికారుల అలసత్వంతో నిత్యం ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయి," అని ఆవేదన వ్యక్తం చేస్తు,

### చింతూరు పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ

పోలవరం నిర్వాసిత ప్రధాన నగరమైన చింతూరు పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సబ్ డివిజన్ గా ప్రకటించి అన్ని పాలనా విభాగాలను ఇక్కడే సమకూర్చి అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ముందడుగు వేసినప్పటికీ , అధికారుల అలసత్వానికి గురైందని పేర్కొన్నారు.

పాలనా విభాగం చింతూరును ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చూస్తున్నప్పటికీ, నిత్యం ట్రాఫిక్ సమస్యల తో సతమవుతు సరైన పర్యవేక్షణ



లేకుండా వదిలేసినారు అని రమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై ఆక్రమణలు నియంత్రించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, బుధవారం జరిగే సంత సమయంలో రహదారికి ఇరువైపులా పెట్టే తాత్కాలిక దుకాణాలను సంత స్థలానికి పరిమితం చేయాలని సూచించారు.

అంతేకాకుండా, రహదారి ఇరువైపులా కనీసం 10 అడుగుల ఖాళీగా ఉంచి ప్రయాణికులకు సౌకర్యాన్ని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. "ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే ప్రజల కోసం ఉన్న ఈ రహదారి ప్రజలకే ఇబ్బందికరంగా మారుతుంది," అని రమణారెడ్డి తెలిపారు. ఇప్పటికైనా ఈ సమస్యను పట్టించుకుని, చింతూరులోని వ్యాపార సముదాయాలను క్రమబద్ధీకరించడానికి అధికారులు ముందుకు రావాలని, రహదారి ఆక్రమణలను తొలగించి ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించే బాధ్యత వారిపై ఉందని తెలియజేశారు.



## పించన్ల పంపిణీలో అల్లూరి జిల్లా ప్రథమ స్థానం

### హ్యాట్రిక్ సాధించిన కలెక్టర్‌కు అభినందనల వెల్లువ

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో, పాడేరు నవంబర్ 03: పించన్ల పంపిణీలో జిల్లా మరోసారి ప్రథమ స్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ కు అభినందనలు వెల్లువెత్తాయి. గత ఆగస్టు సెప్టెంబర్ నెలలతో పాటు అక్టోబర్ నెలలో కూడా పింఛన్ల పంపిణీలో మొదటి స్థానం సాధించి హ్యాట్రిక్ సాధించడం పట్ల సంబంధిత అధికారులను కలెక్టర్ అభినందించారు.

జిల్లాలో 1,24,354 మంది లబ్దిదారులకు రూ. 51,79,56,000లు పించన్లు విడుదల కాగా 1,23,706 మందికి రూ. 51,52,75,500లు పంపిణీ చేసి 99.48 శాతం పంపిణీతో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పించన్ల పంపిణీని నిరంతరం పర్యవేక్షించిన డిఆర్డిఎ పిడి వి. మురళిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎంపిడిఓలను, క్షేత్ర స్థాయిలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి సకాలంలో లబ్దిదారులకు పించన్లు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని ప్రతి నెలా కొనసాగించి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలని సంబంధిత సిబ్బందిని, అధికారులను కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకునికి ఆయుర్వేద వైద్యుల రూ.10 వేల ఆర్థిక సాయం

చింతూరు, మనం న్యూస్ నవంబర్ 3: చింతూరు మండలం చదలవాడ గ్రామపంచాయతీ శిరసనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన యువకుడు మడివి శేఖర్ గత నెలలో వ్యక్తిగత పనుల నిమిత్తం చింతూరు వచ్చి తిరుగు ప్రయాణంలో తన ప్రయాణిస్తున్న బైకు రోడ్డుపై అదుపు తప్పి కిందపడడంతో వెన్నెముకకు తీవ్ర గాయం ఏర్పడింది.

అనంతరం చింతూరు వైద్యాధికారులు శేఖర్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి జి.జి.హెచ్ కు రిఫర్ చేయగా, స్కానింగ్ రిపోర్టుల ప్రకారం వెన్నుపూస పక్కటి ఎముకలు విరిగాయని వైద్యులు తెలిపారు. ఆసుపత్రి చికిత్స అనంతరం, పేషెంట్‌ను ఇంటికి తీసుకెళ్లి అందుకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో శేఖర్ కుటుంబం ఆయుర్వేద డాక్టర్ జమాల్ ఖాన్, జె.కె.టి ట్రస్ట్ చైర్మన్‌ను సంప్రదించగా. ఆయన బాధ్యతగా కాకినాడ నుంచి శేఖర్ గ్రామానికి చేరుకునేందుకు అవసరమైన ఖర్చుల నిమిత్తం రూ.10,000 తక్షణ సాయం అందజేశారు. జెకె సిటీ ట్రస్ట్ యజమాని జమాల్ ఖాన్ కు చదలవాడ పంచాయతీ ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.



# సినిమా సమాజాన్ని మంచి మార్గంలో నడిపించాలి

### ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్
### వైజాగ్ ఫిల్మ్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




విశాఖపట్నం, నవంబర్ 3 మనం న్యూస్: వైజాగ్ ఫిలిం సొసైటీ కి ఒక ప్రత్యేకత సంతరించుకుందని మంచి సినిమాలను వెలికి తీసి ప్రజలకు అందించడంలో వైజాగ్ ఫిలిం సొసైటీకి మరేదీ సాటి రాదని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సీతమ్మధార రైతు బజార్ ఆక్సిజన్ టవర్స్లో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులు చే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అంటేనే ముందుగా గుర్తుకొచ్చే పేరు నరవ ప్రకాష్ రావు అని గుర్తు చేశారు. అనేక మంచి సినిమాలు ప్రజలకు చేరువేయడంలోనూ సమాజ అభివృద్ధి చెందే సినిమాలను అందులో మంచిని చెప్పడంలో వైజాగ్ ఫిలిం సొసైటీకి మంచి పేరు ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. మరో అతిథిగా హాజరైన స్టార్ మేకర్ ఎల్ సత్యానంద్ మాట్లాడుతూ భావితరాలకు మన చరిత్ర విశిష్ట గురించి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంచి సినిమాలు గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా స్ఫూర్తి పొంది నూతన ప్రమాణాలకు శ్రీకారం చుట్టే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అధ్యక్షులు ఏ కాశీ విశ్వేశ్వరరావు, కార్యదర్శి నరవ ప్రకాష్ రావు మాట్లాడుతూ సొసైటీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. గడచిన కొన్నేళ్లుగా అనేక మంచి చిత్రాలు ప్రదర్శన, శని ప్రముఖులచే ముఖాముఖి, ఫిలిం ఫెస్టివల్లు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఏ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ బి చిన్నారావు, కార్యవర్గ సభ్యులు ఆర్ శివకుమార్, బి గణేశ్వర బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి.
### జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్





విశాఖపట్నం, నవంబర్ 03 మనం న్యూస్ : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక 2024 నవంబర్ 04 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.

కావున,నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు 04 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.




## తీరు మారని అయ్యంగార్ బ్యాకరీ

### గడువు లేని, లైసెన్సు కానరాని రొట్టెల విక్రయాలు

విశాఖపట్నం, నవంబర్ 3 మనం న్యూస్: ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా గడువు తేదీ లేని, లైసెన్సు కానరాని రొట్టెల్ని విక్రయిస్తూ సీతంపేటలోని శ్రీ మహాలక్ష్మి అయ్యంగార్ బ్యాకరీ యజమానులు తప్పు మీద తప్పు చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ నెంబర్ లేకుండా, మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ బెస్ట్ బిఫోర్ డేట్ వంటివి ముద్రించకుండానే రొట్టెల్ని అమ్మేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వాస్తవానికి ఇదే విషయాన్ని గతంలోనూ కొంతమంది స్థానికులు ఫుడ్ సేఫ్టీ అధికారి నందాజీ దృష్టికి తీసుకు వెళ్లారు. అయినా ఎలాంటి స్పందనా లేదు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని ఆప్ సబ్ కీ ఆవాజ్ సంస్థ ప్రతినిధులు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

గంగవరం, నవంబర్ 3 మనం న్యూస్: రంపచోడవరం నియోజకవర్గం, గంగవరం మండలం, ఎండపల్లి పంచాయతీ, ఈ రామవరం లో ఆదివారం

టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమం రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి భాస్కర్ ,పార్టీ అధ్యక్షులు పాము అర్జున్ ఆదేశాల మేరకు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ

తీగల ప్రభ , పార్టీ నాయకులు, నర్సి సూరమ్మ , ముర్రం చిన్న నరసన్న దొర, తురోతు వినయ్ మాధవ రెడ్డి , మడకం సత్తిబాబు దొర, కుంజం రమేష్ దొర, పార్టీ సభ్యత్వం చేయడానికి వచ్చిన వారు ప్రదీప్ , గణేష్ , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

